క్లుప్తంగా

40 శాతం రాయితీపై పప్పు శనగలు

రాచర్ల: రబీ–2023 సీజన్‌కు సంబంధించి 40 శాతం రాయితీపై పప్పు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ తెలిపారు. సబ్సిడీ పోను మిగతా ధర చెల్లించి తీసుకోవాలని సూచించారు.

వాహనదారులకు కౌన్సెలింగ్

ముండ్లమూరు: రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఐ యువీ కృష్ణయ్య తెలిపారు. దర్శి – అద్దంకి ప్రధాన రహదారిలో శనివారం వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రాత్రి వేళ కనిపించేలా వంతెనలపై గల దిమ్మెలకు రెడ్ స్టిక్కరింగ్ చేయించారు.

హ్యాండ్ బాల్ పోటీలకు దొనకొండ విద్యార్థులు

దొనకొండ: అండర్ 14 హ్యాండ్ బాల్ జిల్లా సెలక్షన్‌లో ప్రతిభ చూపిన స్థానిక జెడ్పీ విద్యార్థులు లక్ష్మీనారాయణ, రాజు, చంద్రశేఖర్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని పీఈటీ కె.నరసింహారావు తెలిపారు. విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

కొనకనమిట్ల: గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారుడు ఎం.చిరుత రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ బాలగురవయ్య శనివారం తెలిపారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

సదరమ్ స్లాట్‌లు బుక్ చేసుకోండి

తర్లుపాడు: మండలంలోని దివ్యాంగులు సదరమ్ సర్టిఫికెట్లు పొందేందుకు అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు గానూ సదరమ్ స్లాట్‌లను ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎంపీడీఓ ఎస్. నరసింహులు శనివారం తెలిపారు. సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పోస్టల్ శాఖ సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కంభం: ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్న పోస్టల్ వారోత్సవాల సందర్భంగా తపాల శాఖ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక హెడ్ పోస్టాఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

పిండి మిషన్ల పంపిణీ

పెద్దదోర్నాల: మండల పరిధిలోని చింతల, మోట్ల మల్లికార్జునపురం గిరిజన గూడేలకు చెందిన చెంచు గిరిజనులకు కేవీకే సహకారంతో ఆర్ హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రామకృష్ణ పిండి మిషన్లు అందజేశారు. శనివారం చింతలకు చెందిన భూమని నాగమ్మ, మోట్ల మల్లికార్జునపురానికి చెందిన మోతుల నాగమ్మకు అందజేశారు. ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కరుణాకర్, సీఓ వెంకటరమణ, ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు తేవొద్దు

పొదిలి: పట్టణంలో ట్రాఫిక్ సక్రమంగా ఉండేందుకు వాహనదారులు, దుకాణదారులు, చిరు వ్యాపారులు, వ్యాపారులు సహకరించాలని ఎస్సై వెంకట సైదులు కోరారు. శనివారం తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు ఆయన అవగాహన కల్పించారు.

మంత్రి రోజాకు క్షమాపణ చెప్పాలి

యర్రగొండపాలెం: మంత్రి ఆర్కే రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ క్షమాపణచెప్పి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్, ఎస్టీ నాయకురాలు ఆర్.అరుణాబాయి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మారినా వారిలో మార్పు రాకపోవడం సిగ్గు చేటన్నారు. రోజాకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

మైక్‌సెట్ అందజేత

మార్కాపురం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల 1986–87 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ. 30వేల విలువచేసే మైక్‌సెట్, పుస్తకాలను హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డికి శనివారం అందించారు. గుంటక సుబ్బారెడ్డి, కాశంరాజు విశ్వం, టి. వెంకటరమణ, డాక్టర్ బాషా, మధుసూదన్ రెడ్డి, నాగరాజు, అన్నా రాము, డీవీఆర్ పాల్గొన్నారు.

వాహనాలు అప్రమత్తంగా నడపాలి

కొమరోలు: వాహనాలను అప్రమత్తంగా నడపాలని స్థానిక ఎస్‌ఐ సుబ్బరాజు సూచించారు. నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా పట్టణ సమీపంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై శనివారం ఆయన అవగాహన కల్పించారు. ఎస్‌ఐ సుబ్బరాజు వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలన్నారు. వాహనాలను వేగంగా నడుపకుండా గమ్యస్థానానికి క్షేమంగా చేరాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారు 18 ఏళ్లలోపు యువకులు ద్విచక్ర వాహనాలను నడుపవద్దని సూచించారు.

ఇంటి ముందుకే ప్రభుత్వ వైద్యం


పూరిమెట్లలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది


దారంవారిపాలెంలో ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ, జెడ్పీటీసీ


చినమనగుండంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత లభిస్తుందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నరవలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. తహసీల్దార్ డి.సీతారామయ్య, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, డాక్టర్లు ఖాదరయ్య, మానస, దివ్య, సుధాకర్, వైస్ ఎంపీపీ నోబెల్, సీడీపీఓ జ్యోతి, సర్పంచి బండి శ్రీనివాసులు, ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు గ్రామాల్లోనే లభిస్తున్నాయని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. తహసీల్దార్ కిరణ్, ఎంపీడీఓ సాంబశివరావు, వైద్యాధికారులు నాగేశ్వరరావు నాయక్, బ్రహ్మతేజ, స్పెషలిస్ట్ లక్ష్మణనాయక్, ఈఓఆర్డీ మురళీమోహన్, సర్పంచ్ ఏలియా, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, కో కన్వీనర్ యల్లారెడ్డి ఉన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన లభిస్తుందని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకునేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషక ఆహార ప్రదర్శన నిర్వహించారు. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ పద్మావతి, నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, వైద్యాధికారి నాయబ్ రసూల్, డాక్టర్లు సుమయా, షరీఫ్, సీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, ప్రభుత్వ వైద్యాధికారి ఎస్పీ బాలయ్య చినమనగుండంలోని వైద్యశిబిరంలో మాట్లాడారు. సర్పంచ్ వడ్లమూడి మురళీమోహన్, ఎంపీటీసీ కోంద్రు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, వైద్యులు పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): పేదలకు సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. దారంవారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్‌ఎంపీపీలు మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, యాడిక శ్రీనివాసరెడ్డి, కరిముల్ల, మంచాల వలసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దొనకొండ: ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి.. ఇండ్లచెరువు, వెంకటాపురం గ్రామాల్లో శనివారం పరిశీలించారు. ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, గుంటు పోలయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని పూరిమెట్లలో శనివారం తహసీల్దార్ నయీం అహ్మద్, ఈఓఆర్డీ శ్రీదేవి, మేడికొండ జయంతి, సర్పంచ్ రామాంజనేయులు పర్యవేక్షించారు. ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

తర్లుపాడు: ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి కలుజువ్వలపాడులో శిబిరాన్ని పరిశీలించారు. సర్పంచ్‌లు శిఖామణి, రమణారెడ్డి, వైస్ సర్పంచ్‌లు శిరీష దాస్, శాంతారావు, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, నాయకులు మందా కొండారెడ్డి, తహసీల్దార్ అబ్దుల్ హమీద్, ఎంపీడీఓ నరసింహులు, మురారి, జి. రాజేంద్రప్రసాద్, మందా సుబ్బారెడ్డి, డి. భాస్కర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బ్రహ్మయ్య, సర్పంచ్‌లు పెద్దమస్తాన్, రసూల్ పాల్గొన్నారు.

దర్శి: మండలంలోని పోతవరం గ్రామంలో శనివారం ఎంపీపీ సుధా అచ్చయ్య ప్రారంభించారు. ఎంపీడీఓ కుసుమకుమారి, సిబ్బంది మందులు పంపిణీ చేశారు.

మార్కాపురం రూరల్: ఎంపీడీఓ తోట చందన చింతగుంట్లలో ప్రారంభించారు. వైద్యులు కె. హిమబిందు, రోహిత్‌నాయక్,స్ఫూర్తి,చారి తదితరులు పాల్గొన్నారు.

కంభం: పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలందించడే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. స్థానిక కంభం–1 సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వైద్యశిబిరంలో 606 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు క్యాంప్ డాక్టర్ అక్తర్ రసూల్ తెలిపారు. డాక్టర్ నవాజ్, డాక్టర్ లక్ష్మీ పూజిత, డాక్టర్ బాలక్రిష్ణన్, డాక్టర్ పృథ్వీ పాల్గొని వైద్యసేవలందించారు. సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసీం, ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి బ్రహ్మయ్య, ఎంపీటీసీలు రఫీ, నాగరాజు, రామ్మూర్తి, సయ్యద్ సలీం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఆదయ్య, ఆరీఫ్ పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ అన్నారు. మండలంలోని బొల్లుపల్లిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంపీడీఓ జగదీష్, సర్పంచులు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని పెద్ద ఓబినేనిపల్లిలో జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ వికాష్, లక్ష్మి, శ్రీహర్ష, వైష్ణవీల ఆధ్వర్యంలో 453 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ బీవీ రాజయ్య, తహసీల్దార్ డీవీబీ వరప్రసాద్, ఎంపీడీఓ పార్వతి, సర్పంచ్‌లు ఆదిలక్ష్మమ్మ, వైజా వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి జమాలు, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


వృద్ధురాలికి కళ్లజోడును అందిస్తున్న ఎంపీడీఓ చందన


దొనకొండ: పౌష్టికాహారం పరిశీలిస్తున్న ఎంపీపీ


గిద్దలూరు: వైద్య పరీక్షలు పర్యవేక్షిస్తున్న అధికారులు


కలుజువ్వలపాడులో కళ్లజోళ్లను అందిస్తున్న ఎంపీపీ, అధికారులు


కంభం: వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్


అర్ధవీడు: బొల్లుపల్లిలో..


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


పోతవరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

ఆంధ్రాకు సీఎంగా జగనన్నే అవసరం

పొదిలి రూరల్: దేశంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, రాబోయే ఎన్నికల్లో 175 సీట్లు గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం పొదిలి–దర్శి రోడ్డు లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడతూ ఆంధ్రకు జగనే సీఎంగా కావాలన్నారు. అవినీతి రహిత, సంక్షేమ పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. పేద, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు కోట్లది రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేశారని చెప్పారు. చేశారన్నారు. అందుకే మళ్లీ ఏపీకి జగనన్నే సీఎంగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈనెల 11 నుంచి నెల రోజుల పాటు జగన్ ఎందుకు కావాలంటే పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేయాలన్నారు. సచివాలయంలోనే రాత్రి బస చేసి స్థానిక పరిస్థితులపై పార్టీ శ్రేణులతో చర్చించాలన్నారు. సచివాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేసేలా స్థూపం ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఐదు ప్రశ్నల ద్వారా సమాధానాలు రాబట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పొదిలి మండలం కుంచేపల్లి సర్పంచ్, టీడీపీ నాయకురాలు వరికుంట్ల కాంతమ్మ బంధువు వరికుంట్ల నాగరాజు, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్.కె నూర్జహాన్, జి. శ్రీనివాసులు, పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, కె. సుబ్బారావు, బండి అశోక్, కొత్తపులి బ్రహ్మారెడ్డి, ఉలవా గోపి, పులిగొర్ల శ్రీనివాసరావు, మల్లాపురం నరసింహులు, ముల్లాజాకీర్, గూడూరి వినోద్ పాల్గొన్నారు.

ఆర్‌ఆర్ ప్యాకేజీ అందించాలి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న గొట్టిపడియ గ్రామస్తులు

మార్కాపురం: మండలంలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు ముంపుకు గురవుతున్న గొట్టిపడియ నిర్వాసితులకు కూడా ఆర్‌ఆర్ ప్యాకేజీ, ఇంటి పట్టాలు ఇవ్వాలని వైఎస్సార్ సీపీ నాయకులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. కొండయ్య, తుమ్మా వెంకటరెడ్డి పలువురు సబ్‌కలెక్టర్ సేదు మాధవన్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వం టన్నెల్ ద్వారా 5, 6 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేస్తుందని, ఫేజ్–1 కింద ముంపునకు గురవుతున్నాయని ఫేజ్–1 కింద గొట్టిపడియ, అక్కచెరువుతాండ, సుంకేశుల గ్రామాలు డిజైన్‌లు నిర్ణయించారని సబ్ కలెక్టర్‌కు వివరించారు. అయితే గొట్టిపడియ గ్రామంలోని 60 శాతం పంట భూములు ముంపుకు గురవుతాయని, 30 శాతం లింకు కాలువలు తవ్వడం వలన రైతులు నష్టపోయారని, 10 శాతం భూములు కూడా అనుకూలంగా లేవని గొట్టిపడియ గ్రామ ప్రజలకు కూడా ఆర్‌ఆర్ ప్యాకేజీ, ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎంపీటీసీ సంధ్యారాణి, సీపీఎం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, కొండారెడ్డి, కాశయ్య, శ్రీనివాసులు, శివారెడ్డి అందచేశారు.

వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేయండి


నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి

మార్కాపురం టౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి తండ్రి మాజీ సీనియర్ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కాలేజీ రోడ్డులో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. జెడ్పీటీసీ నారు బాపనరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జి. శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ బట్టగిరి తిరుపతిరెడ్డి, నాగరాజు గౌడ్, వెన్నా కాశిరెడ్డి, అఖిల్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి జగనన్న కృషి మరువలేనిది

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా శాఖలో పెనుమార్పులు తీసుకొచ్చారని, విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విద్యా సంకల్ప్ కార్యక్రమలో ఆయన మాట్లాడారు. మన బడి నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తిర్చిదిద్దారని, ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టి పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశం కల్పించారని, విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయుత ఇస్తోందన్నారు. ముందుగా వెయ్యి అడుగుల జాతీయ పతాకాన్ని విద్యార్థులు పట్టణంలో ప్రదర్శించారు. అనంతరం ఉత్తమ పారిశుధ్య కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థును శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్, ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లూనాయక్, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల ముసలారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు అభివృద్ధి చెందాలి

దర్శి: గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందాలని సంఘ సంస్కర్త జీవి రత్నం సూచించారు. స్థానిక అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్. మాధవరావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. చట్టాలపై లాయర్ గడ్డి శ్రీనివాసులు అవగాహన కల్పించారు. కపురం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగు నీటి సరఫరా పెంచాలి


నీటి నిల్వ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, అధికారులు

దర్శి: పట్టణానికి తాగునీటి సరఫరాను పెంచాలి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక ఎన్ఏపీ చెరువును శనివారం పరిశీలించారు. పూర్తి స్థాయి నీటి నిల్వ 2547 మిలియన్ లీటర్లు కాగా ప్రస్తుతం 550 మిలియన్ లీటర్లు మాత్రమే ఉందన్నారు. నీటి నిల్వ తక్కువగా ఉన్నందున సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కె.వి రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్, జి. శ్రీనివాసులు, జి. చెన్నారెడ్డి, సుభాష్ చంద్రబోష్ రెడ్డి, డీఈ రంగారావు, ఏఈ మధుబాబు ఉన్నారు.

త్రిపురాంతకం చేరిన శౌర్య జాగరణ యాత్ర

త్రిపురాంతకం: విశ్వహిందూ పరిషత్ చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర త్రిపురాంతకం చేరుకుంది. రథయాత్రకు గ్రామంలో సాదర స్వాగతం లభించింది. స్థానిక వీరాంజనేయస్వామి ఆలయం నుంచి రథయాత్ర ప్రారంభమై గ్రామంలోని సీతారామస్వామి దేవస్థానం, శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, మెయిన్ రోడ్, కోదండరామస్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం వరకు రథయాత్ర జరపనున్నట్లు వీహెచ్‌పి ప్రముఖ్ తెలిపారు. కొమరోలులో ఈ నెల 30న రథయాత్ర ప్రారంభమైందన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో రథయాత్ర సాగుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కన్వీనర్ వెంకటరెడ్డి తెలిపారు. వీహెచ్‌పీ, భజరంగదళ్ ప్రముఖులు టి.మల్లారెడ్డి, గురుస్వామి, రమణారెడ్డి, మదు, నాగార్జున, విశ్వం, సుబ్రహ్మణ్యేశ్వరశాస్త్రి, ప్రసాద్, మురళి, వెంకటస్వామి పాల్గొన్నారు.

దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేత


రవీంద్రకు ట్రై సైకిల్ అందిస్తున్న ఆంజనేయులు

పొదిలి: దివ్యాంగుల విభాగం సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగునికి శనివారం ట్రై సైకిల్ అందించారు. వివరాలు మర్రిపూడి మండలం జువ్విగుంట గ్రామానికి చెందిన బొమ్మినేని రవీంద్ర దివ్యాంగుడు ట్రై సైకిల్ లేక పోవటంతో పలు ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయమై స్థానిక దివ్యాంగుల సేవా సమితి మండల శాఖ అధ్యక్షుడు దేవండ్ల ఆంజనేయుల దృష్టికి తీసుకవెళ్లారు. దీంతో స్పందించిన ఆంజనేయులు తన సొంత ఖర్చుతో ట్రైసైకిల్ కొని రవీంద్రకు అందించారు. ట్రై సైకిల్ పొందిన వారు వాడుకున్న తరువాత తిరిగి సమితికి అందిస్తే, వాటికి మరమ్మతులు చేయించి, అవసరమైన వారికి అందిస్తామని చెప్పారు. మరో వైపు ట్రై సైకిల్ ఇచ్చిన వారికి తగు బహుమతి కూడా అందిస్తామని చెప్పారు. నరసింహారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి

దర్శి: డ్రైవర్లు నిబంధనలు పాటించాలని ఎంఈఐ రవికుమార్ సూచించారు. ఓవర్‌లోడ్ తో వెళ్తున్న ఆటోలకు శనివారం రూ. 30 వేల రిమానాలు విధించారు. ఆర్టీసీడిపో మేనేజర్ సుందరరావు, కంట్రోలర్ రామయ్య పాల్గొన్నారు.

విజయవంతమైన నామట్టి–నాదేశం

త్రిపురాంతకం: నామట్టి–నాదేశం కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసినట్లు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నామట్టి– నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఇంటింటి నుంచి సేకరించిన కలశాలను ఢిల్లీ పంపుతున్నట్లు తెలిపారు. సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓఆర్డీ మురళీమోహన్, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా వేయాలి

పెద్దారవీడు: పంట నమెదు చేయించుకున్న రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా వేయాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్. శ్రీనివాసరావు అన్నారు. మండలంలో గొబ్బూరులో రైతు భరోసా కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈకేవైసీ ఎంత మంది చేయించుకోవాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి చేయించుకోవాలని సూచించారు.

పేదలకు వైఎస్సార్ బీమా వరం

పెద్దారవీడు: పేదలకు వైఎస్సార్ బీమా పథకం వరం లాంటిదని సర్పంచ్ రమేష్ అన్నారు. మండలంలో సుంకేసులలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పిక్కిలి మస్తాన్ భార్య నాగసుబ్బమ్మకు వైఎస్సార్ బీమా ద్వారా రూ.10 వేలు శుక్రవారం అందజేశారు. మిగిలిన డబ్బులు మృతుని భార్య బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు. కొర్ర శ్రీనునాయక్, వోటకొండ యలమంద, లక్ష్మణనాయక్, బోగం వెంకటేశ్వర్లు, సతానియేలు, దేవయ్య తదితరులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సీఐ దేవప్రభాకర్ అన్నారు. నో యాక్సిడెంట్ డే సందర్భంగా శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. ప్రతి డ్రైవర్ నిబద్ధతతో పనిచేయాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వాహనాలు నడపాలని సూచించారు. అతివేగంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులకు ప్రతి ఒక్కనూ సహకరించాలని కోరారు. ఎస్‌ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన మహిషాసుర వధ ఘట్టం

దర్శి: నో బ్యాగ్ డే సందర్భంగా కట్టశింగన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన మహిషాసుర వధ కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థిని షేక్ అక్షరాబేగం పెద్దమ్మ వేషధారణలో దసరా ప్రాశస్త్యాన్ని వివరించింది.

సంపద తయారీ కేంద్రంలో వానపాములు

దొనకొండ: స్థానిక గ్రామ పంచాయతీ సంపద తయారీ కేంద్రంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి శనివారం వాన పాములు వదిలారు. జిల్లా పంచాయతీ అధికారి జేవీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్ సమక్షంలో వర్మీ కంపోస్టు తయారు చేయు విధానాన్ని చేపట్టారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి జెస్సీగోరీ, ఈఓఆర్డీ ప్రసాద్ పాల్గొన్నారు.